క్లుప్తంగా

రవి మృతి బాధాకరం



రవి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పెద్దగట్టు గ్రామానికి చెందిన దేపావత్ రవి మృతి బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి, అర్వపల్లి నర్సింహ, నరేందర్ నాయక్, ఎర్ర యాదగిరి, కర్నాటి రవికుమార్, బాలాజీ, రవినాయక్, దామోదర్, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

మిర్యాలగూడ టౌన్ : నెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలను తక్షణమే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ఎక్కువ శాతం బడుగు, బలహీన వర్గాల వారే అధికంగా ఉన్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లల్లో, గురుకులాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి బాధలను పూర్తి స్థాయిలో అర్థం చేసుకొని వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మహాసభలను విజయవంతం చేయాలి

దేవరకొండ : సీపీఐ 14వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ దేవరకొండ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ మహాసభలను మంగళవారం దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం ముందుండి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మహాసభలకు మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ మహాసభలకు సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డితో పాటు పలువు రు ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

కొండమల్లేపల్లి : విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని దేవరోనితండాలో ఆదివారం చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్ ఇస్లావత్ రాకేశ్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం తన ఆవులను మేత కోసం సమీపంలోని పొలం వద్దకు తీసుకెళ్లాడు. ఆవు మేత మేస్తున్న క్రమంలో పొలంలో ఉన్న 25కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు తగలడంతో ఆవు మృత్యువాతపడింది. గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మ కిందికి ఉండి విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని, ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మను ఎత్తు పెంచి ప్రమాదం జరగకుండా చూడాలని పలుమార్లు తండావాసులు విద్యుత్ శాఖ అధికారులకు లిఖిత పూర్వకంగా మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని వాపోయారు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు. అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాడు.

పేదలకు అండగా ఎర్రజెండా

మిర్యాలగూడ అర్బన్ : పేదలకు అండగా నిలిచేది ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో సీపీఐ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ వందేళ్ల నుంచి పేదల పక్షాన నిలబడి అనేక ప్రజాపోరాటాలను చేసి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిందన్నారు. కట్ట ఇదయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభలో సీపీఐ నాయకులు గువ్వల మటట్టయ్య, శ్రీనివాస్, కోటేష్, జయంత్, భద్రమ్మ, ప్రమీల, లత, సుగుణ, అన్నపూర్ణ, నర్మద, నర్సమ్మ, జయమ్మ, రాములమ్మ, లక్ష్మమ్మ, ప్రశాంతి, దుర్గమ్మ, వెంకటమ్మ, మైసమ్మ ఉన్నారు.

ఫసల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టూటౌన్: ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి రైతుకు రూ.6000 అందుతున్నాయన్నారు. రైతులను ఆదుకునేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్ రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ భవనాలకు స్థలాల కొరత

- పలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు
- అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఆఫీసులు
- ఇబ్బందులు పడుతున్న అధికారులు, ప్రజలు



గుర్రంపోడులో అద్దె భవనంలో కొనసాగుతున్న బీసీ వసతిగృహం



గుర్రంపోడులో స్త్రీ శక్తి భవనం శిలాఫలకం

గుర్రంపోడు : మండలకేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలకు స్థలాల కొరత సమస్యగా మారింది. నిధులు మంజూరైనా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మించలేని పరిస్థితి. మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల పరిధిలో ప్రభుత్వ స్థలాలు కొరత తీవ్రంగా వేధిస్తోంది. మండలంలో బీసీ బాలుర వసతి గృహం, పశువుల ఆస్పత్రి భవన నిర్మాణాలకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది. మండలకేంద్రానికి ప్రభుత్వ స్థలం ఆరుకిలోమీటర్ల పరిధిలో ఎక్కడా ప్రభుత్వం స్థలం లేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. మండలకేంద్రంలోని ఏఎమ్మార్పీ క్యాంపు కార్యాలయ ఆవరణలోని ఖాళీ స్థలంలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎమ్మార్సీ, కేజీబీవీ, పోలీస్ స్టేషన్ భవనాలను నిర్మించారు. ఈ స్థలంలోనే స్త్రీ శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినా స్థలం అనుమతి ఇంకా నీటిపారుదల శాఖ నుంచి రాలేదు. క్యాంపు కాలనీల్లోనూ ఖాళీ స్థలం లేకపోవడంలో నిధులు మంజూరైన ప్రభుత్వ భవనాలకు స్థలం సమకూర్చడం సమస్యగా మారింది.

స్థలం ఉంటేనే నిధులు మంజూరు

మండలకేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహ భవన నిర్మాణానికి అప్పట్లో రూ 25లక్షలు మంజూరుకాగా అవసరమైన స్థలం దొరకలేదు. ఈసారి కూడా అవసరమైన ఖాళీ స్థలాన్ని ఉచితంగా సమకూర్చితే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని అధికారులు చెబుతున్నా స్థలం లభించని పరిస్థితి ఏర్పడింది. మండలకేంద్రంలోని పశువుల ఆస్పత్రి భవననిర్మాణానికి గతంలోనే రూ.20 లక్షల నిధులు మంజూరైనా స్థలం దొరకకపోవడంతో నిర్మాణానికి నోచుకోక శిథిలావస్థ భవనంలో కొనసాగుతోంది. ప్రవేట్ స్థలాన్ని కొనుగోలు చేసైనా భవననిర్మాణాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

క్రీడా ప్రాంగణాలకు అదే దుస్థితి

ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని భావించినా అనువైన స్థలాలు లభించక మొక్కుబడిగా క్రీడా పరికరాలు గ్రామానికి దూరంగా ఏర్పాటు చేశారు. మరికొన్ని చోట్ల ఇరుకైన స్థలాల్లో వీటిని ఏర్పాటు చేశారు. కొత్త గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణాలకు స్థలాల కొరత ఉంది.

సొంత భవనం నిర్మించాలి



మండలకేంద్రంలో కార్యాలయానికి స్వంత భవనం లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కార్యాలయాన్ని భవిత విద్యావనరుల కేంద్రంలోకి మార్చినా అక్కడా సరిపడా వసతులు లేవు. స్వంత భవనం నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భవనాల ఆవరణలోని ఖాళీ స్థలాలను కెటాయించాలి.

– తరి ఉమారాణి, మహిళా సమాఖ్య నాయకురాలు

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే బాలునాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట : రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు. ఆదివారం మండలంలోని పోలేపల్లిలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులు సద్వినియోగం చేసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు జర్పుల బద్యానాయక్, తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలంయాదవ్, రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, గోవిందుయాదవ్, నాయకులు లోకసాని కృష్ణారెడ్డి, బిక్కునాయక్, వీరారెడ్డి, మల్లారెడ్డి, అనంతగిరి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు పలువురి పరామర్శ



లింగయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



లింగయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తదితరులు

మిర్యాలగూడ : మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ తండ్రి రేపాల లింగయ్య ఆదివారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లు లింగయ్య చిత్రపటం వద్ద పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం రేపాల శ్రీనివాస్‌ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట టీపీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, నాయకులు పగిడిమర్రి నర్సింహారావు, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, సైదులు, నవీన్, శ్రీనివాస్, సలీం, బాలు, జాని, మాలి కాంతారెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, అజార్ ఉన్నారు.

లింగయ్యకు నివాళి

మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ తండ్రి లింగయ్య మృతిచెందగా ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రేపాల శ్రీనివాస్‌ను పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి వెంట చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మగ్దుంపాషా, షోయబ్, దినేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతు భరోసాను విడుదల చేయాలి



మాట్లాడుతున్న వీరేపల్లి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్: రైతు భరోససాను విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా అందకపోవడంతో రైతులు వడ్డీలకు డబ్బులు తెచ్చి అప్పుల పాలు అవుతున్నారన్నారు. అదే విధంగా జిలుగు, పెసర, అలసంద లను ఉచితంగా ఇవ్వాలన్నారు. స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పోలేపల్లి గోవింద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వస్కుల సూర్యం, ఉన్నం వెంకటేశ్వర్లు, పర్వతం లింగయ్య, కృష్ణయ్య, రవినాయక్, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

3 నుంచి రెవెన్యూ సదస్సులు

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 3వ తేది నుంచి 19వ తేదీ వరకు అన్ని రెవెన్యూ గ్రామ పంచాయతీల్లో భూ భారతిపై రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఇన్‌చార్జ్ తహసీల్దార్ జె. శ్రీనివాస్‌శర్మ ఆదివారం తెలిపారు. మిర్యాలగూడ మండలంలో 46గ్రామ పంచాయతీలుండగా 24 రెవెన్యూ గ్రామ పంచాయతీల్లో రెండు టీంలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 3న తక్కెళ్లపాడు తుంగపాడు, 4న హైదలాపురం, నర్సింహుల గూడెం, 5న చింతపల్లి, తడకమళ్ల, 6న కొత్తగూడెం, యాద్గార్‌పల్లి, 9న గూడూరు, ఉట్లపల్లి, 10న కిష్టాపురం, కాలువపల్లి, 11న అన్నారం, గోగువారిగూడెం, 12న జప్తీవీరప్పగూడెం, అలగడప, 13న వెంకటాద్రిపాలెం, రాయినిపాలెం, 16న రుద్రారం , ముల్కలకాలువ, 17న మిర్యాలగూడ, చింతపల్లి, 18న ఐలాపపురం, 19న నందిపాడు గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కొండమల్లేపల్లి : భూ సమస్యలు పరిష్కారానికి ఈనెల 3నుంచి 12వ తేదీ వరకు మండలంలోని గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తగిన ఆధారాలతో దరఖాస్తులను సమర్పించాని సూచించారు.

సాయినాథుడి రథం ఆవిష్కరణ



రథానికి పూజలు చేస్తున్న పీసపాటి లక్ష్మీగణపతిశాస్త్రి

మిర్యాలగూడ టౌన్ : పట్టనంలోని సాయిదత్తాశ్రమంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన షిర్డీ సాయినాథుడి నూతన రథాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ముందుగా ఆ రథానికి తిరుమల తిరుపతి దేవస్థాన వేద పండితులు పీసపాటి గణపతి శాస్త్రి వేదమంత్రోత్సవాల మధ్య శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం రథాన్ని గోశాల చుట్టూ ప్రదిక్షణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్యయ, సోమన్న, జగన్నాధరావు, జానకి రాముడు, శ్రీనివాస్‌బాబు, రవి, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, అరుణ, సీత, శారద, కల్యాణి, భవానీ, రమాదేవి, సుకన్య తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



త్రిపురారం : మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న రంజిత్ యువసేన సభ్యులు



చందంపేట : ఆర్థికసాయం అందజేస్తున్న రాజవర్ధన్‌రెడ్డి

త్రిపురారం : మండలంలోని చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ యూత్ అధ్యక్షుడు గంగుల లింగయ్య యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆదివారం మన్నెం రంజిత్ యువసేన సభ్యుడు చెన్నాయిపాలెంలో మృతుడు లింగయ్య యాదవ్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మన్నెం రంజిత్ యాదవ్ ఆర్థిక సహకారంతో రూ. 10వేలు బాధిత కటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కిలారి సైదులు, మన్నెం రంజిత్ యాదవ్ యువసేన అధ్యక్షుడు కుంటిగోర్ల రాజశేఖర్, గంగుల దశరథ, పెద్దబోయిన నాగరాజు, దనావత్ గోవింద్ నాయక్, వెంకటేశ్వర్లు, నాగరాజు, గంగుల సైదులు, తెల్కపల్లి శ్రీను, బైరం సతీష్, మన్నెం లింగయ్య, మెండె నాగరాజు, వెంకన్న, పోకల వీరయ్య, కుర్ర నాగరాజు, మెండె శివ, గంగుల కొండల్ పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని గాగిళ్లాపురం గ్రామానికి చెందిన చిరుమళ్ల కృష్ణయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. కుటుంబ సభ్యులకు తన వంతు తోడ్పాడునందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

అవతరణ వేడుకలకు ముస్తాబు



విద్యుత్‌దీపాల అలంకరణలో మున్సిపల్ కార్యాలయం



సబ్ కలెక్టర్ కార్యాలయం

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సబ్‌కలెక్టర్ కార్యాలయం, సబ్ కలెక్టర్ బంగ్లా, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయంతో పాటు జాతీయ నాయకుల విగ్రహాలకు విద్యుత్‌దీపాలతో అలంకరించారు. సకలజనులతో కలిసి ఉదయం 8:30గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభంకానున్నది.

వృద్ధాశ్రమానికి కుర్చీలు బహూకరణ

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురంలోని గురుసాయి వెల్ఫేర్ అసోసియేషన్ వృద్ధాశ్రమానికి ఆదివారం వాసవి క్లబ్ వీకేఎస్పీ అధ్యక్షుడు గట్టు రమేష్ జన్మదినం సందర్భంగా కుర్చీలు, నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం వివిధ రకాల పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లకుమారపు పాండురంగయ్య, ఉప్పల విద్యాసాగర్, ఉట్కూరి శ్రీనివాస్, సామా శ్రీనివాస్, లకుమారపు రమేష్, ప్రవీణ్‌కుమార్, రమణ, మధు, శివ, దిలీప్‌కుమార్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుర్చీలు, నిత్యావసర సరుకులు అందజేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

కరాటే నేర్చుకునేలా ప్రోత్సహించాలి

నల్లగొండ టూటౌన్: విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నతనం నుంచి కరాటే నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ నాంపల్లి కనకారావు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని సాందీప్ హైస్కూల్లో ఆదివారం కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా తమను తాము రక్షించుకోవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థుకు కలర్ బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందజేశారు. సాందీప్ హైస్కూల్ చైర్మన్ గానూతుల సత్యనారాయణరెడ్డి కలర్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించారు.



ప్రశంస పత్రం అందుకుంటున్న విద్యార్థులు

శంకర ఆశ్రమం సందర్శన



శంకరానంద స్వామి ఆశీస్సులు అందుకుంటున్న దళిత నాయకులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని హిందూపూర్ హనుమాన్ ఆలయం వద్ద శంకర ఆశ్రమాన్ని ఆదివారం మాదిగ సంఘాల జేఏసీ, మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఆశ్రమంలో గురూజీ శంకరానంద గిరి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం, మాదిగ సంఘాల జేఏసీ అసోసియేట్ అధ్యక్షుడు పెరిక ఉమామహేశ్వర్, జిల్లా అధ్యక్షుడు కత్తుల జగన్ కుమార్, ఉపాధ్యక్షులు పెరిక అంజయ్య, కొప్పోలు అశోక్, చింత శివరామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు విరిగి ప్రసాద్, ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్, చిట్టి, కత్తుల కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు వినతి



ఐలయ్యకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు నల్లగొండలో ఆదివారం అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. రీసోర్స్ పర్సన్లకు పేస్కేల్, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజీ, చనిపోయిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా వంటి సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తిరందాసు సంతోష్‌కుమార్, సర్నాల వెంకన్న యాదవ్, వంగూరి నారాయణ యాదవ్, అవుదొడ్డి గంగరాజు, కొంపల్లి రమేష్, అంబర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దవూర : నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



మాడుగులపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెద్దవూర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–07 బ్యాచ్ పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా18 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. బాల్య మిత్రులంతా ఒక్కచోట చేరడంతో అందరూ చిన్నపిల్లలుగా మారి సందడి చేశారు. నాడు బడిలో చేసిన అల్లరి, గడిపిన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆ అపురూప క్షణాలను సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. అనంతరం నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి హెచ్‌ఎం పిసిక నారాయణరెడ్డి, నూరొద్దీన్, దాస వెంకన్న, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు మల్లిఖార్జున్, రవీందర్, నాగరాజు, జగన్, రవి, అంజి, కిరణ్, పున్నమ్మ, స్వాతి, రేణుక, రజిత, మమత పాల్గొన్నారు.



గుర్రంపోడు : నవోదయ పాఠశాలలో..

మాడుగులపల్లి : మండలంలోని తోపుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2016– 17 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పాఠశాలలో తాము గడిపిన క్షణాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మట్టారెడ్డి, రామకృష్ణ, రాము, కృష్ణయ్య, రమణ, శ్రీనివాస్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు గంగాధర్, గౌతమ్, సందీప్, సాయి, శ్రీధర్, శివ, నాగరాజు, మహేష్, పాల్గొన్నారు.

గుర్రంపోడు : నవోదయ ఉన్నత పాఠశాల 2005–2006 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆనాటి గురువులను పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి,ఉపాధ్యాయులు వి. నర్సిరెడ్డి, మల్లికార్జున్, గోపాల్, శ్రీనివాస్, పిల్లి సైదులు, జహంగీర్, పూర్వ విద్యార్థులు స్వామి, యోగి, శంషుద్దీన్, రాము, శోభ తదితరులు పాల్గొన్నారు.